నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం | 24 డిసెంబర్ 2025
పేజీలు 8



# జిల్లా కేంద్రం కోసం "ఆర్ ఆర్" బంద్



## అవసరమైతే రాజీనామాలకు " సై"



- ప్రశాంతంగా రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాల బంద్
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన ప్రజలు,వ్యాపారస్థులు
- జేఏసీ ఆధ్వర్యంలో రాజంపేట జిల్లా కేంద్రం కోసం ఏక తాటిపైకి
- మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలు,వర్గాలు
- ఈ సారి తగ్గేది లేదంటున్న రాజంపేట ప్రాంత వాసులు

2లో..

ఆర్ఆర్ఆర్‌తో ఏర్పడిన అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని ఆర్ ఆర్ వ్యాప్తంగా రాజంపేట జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ అందరి సహకారంతో సంపూర్ణ విజయం సాధించి జిల్లా కేంద్రంపై ఇక్కడి ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలిసేలా మంగళవారం జరిగిన కార్యక్రమాలు విజయవంతమైనాయి. అసలు ఆర్ఆర్ఆర్ అంటే రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు. ఈ త్రిబుల్ ఆర్‌లో అన్ని అర్హతలు రాయచోటి, రైల్వేకోడూరుకు మధ్యలో ఉన్న పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని పిలుపునిచ్చిన బంద్ విజయవంతం అయ్యింది.

## రాయచోటిలో ఎంపీ మిథున్ రెడ్డికి ఘన స్వాగతం

**రాయచోటి, మేజర్ న్యూస్:**రాయచోటికి విచ్చేసిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పట్టణమంతా వైఎస్ఆర్‌సీపీ నినాదాలతో మార్మోగగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఎంపీకి స్వాగత కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని చిత్తూరు రింగ్ రోడ్డు నుంచి వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఎంపీ మిథున్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఎన్ కాలనీలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ కార్యాలయానికి చేరుకున్న ఎంపీకి మహిళలు గుమ్మడి కాయ దిష్టి తీయడంతోపాటు కర్పూర హారతులతో సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.

మిగతా 2లో











## తాగునీరు ఇలా,,,రావా రోగాలు అలా,,

### -ప్రజా సమస్యలు పట్టని ఎర్రబల్లి పంచాయతీ అధికారులు

**కురబలకోట మేజర్ న్యూస్ :** తాగునీరు ఎలా ఇస్తే మాకేంటనుకున్నారో ఏమో ఈ పంచాయతీ అధికారులు ప్రజలు ఏడ పోతే మాకేంటి,వారు రోగాల బారిన పడితే మాకేంటి మేము మురికిగుంటలో పైపులైన్లు వేయించినా వారు ఆనీరు త్రాగాల్సిందే లేదా దాహంతో అల్లాడాల్సిందే అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు. ఇది ఎక్కడో కాదు కురబలకోట మండలం ఎర్రబల్లి పంచాయతీలోని ఎగువచెన్నమర్రి లో.అక్కడ త్రాగునీటి అమర్చిన పైపులు మురికి నీటి కాలువ గుండా వెయ్యడం చూసిన చూపరులే ఈ నీరా వీరు త్రాగేదంటూ నోటిమీద వేలేసుకొంటున్నారు.ఆపైపులైను చూసినవారు చీదరించుకొంటూ ఈవూరు పంచాయతీలో ఉందా లేదా అంటూ ముక్కున వేలేసుకొంటున్నారు. ఓట్లు అప్పుడు తప్ప ఈవూరు పంచాయతీ అధికారులకు కానీ సర్పంచులకు కానీ ప్రజల బాగోగులు గుర్తురాదేమో అంటూ బహిరంగంగానే చెప్పుకోవడం చూస్తే ఈవూరి మంచినీటి పరిస్థితి ఏమిటో అర్థమవుతోంది.గత ఐదేళ్ల

మిగతా 2లో



## నారాయణ పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన డీజీఎం కొండలరావు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నారాయణ పాఠశాలలో మంగళవారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ షఫీ తెలిపారు.విద్యార్థులు రైతుల వేషధారణలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.చిత్తూరు జిల్లా నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు మరియు ఏజీఎం ఫణికుమార్ రైతుల యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు విద్యతోపాటు వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంల ఆర్.ఐ ఆంజనేయులు,కో–ఆర్డినేటర్లు,ఎఓ,పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## రాయచోటిలో ఎంపీ మిథున్ రెడ్డికి ఘన స్వాగతం





**(మొదటి పేజీ తరువాయి)**ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ మిథున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలకు గజమాలలు వేసి, దుస్సాలువలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం మొత్తం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం, ఐక్యతను ప్రతిబింబించిందని నేతలు పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడే నాయకుడిగా ఎంపీ మిథున్ రెడ్డి పట్ల కార్యకర్తల్లో ఉన్న ఆదరణ ఈ ఘన స్వాగతంతో స్పష్టంగా కనిపించిందన్నారు.

## కరంటోళ్ల జనబాటతో సమస్యల పరిష్కారం

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** కరంటోళ్ల జనబాటతో విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతాయని కడప జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ రమణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న కరంటోళ్ల జన బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఎస్ ఈ రమణ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ లైన్లు, మీటర్ల సమస్య, విద్యుత్ సబ్సిడీ తదితర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి సుబ్రమణ్యం, లైన్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, జేఈ ఆశా జ్యోతి, లైన్మెన్ జనార్దన్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.







## జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సిఎం చేయడమే లక్ష్యంగా పనిచేద్దాం

**- నిమ్మనపల్లె వైసిపి నాయకులకు నిసార్ అహ్మద్ పిలుపు**

**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** అనవసర వివాదాలకు దూరంగా వుందాం,కూటమి పెట్టే అక్రమ కేసులకు తావివ్వకుండా వుండాలని నిమ్మనపల్లె వైసిపి నాయకులకు నిసార్ అహ్మద్ సూచించారు. మంగళవారం నిమ్మనపల్లెలో వైసిపి నాయకులతో నిసార్ అహ్మద్ సమావేశమై ఆదివారం రాత్రి జరిగిన ఫ్లెక్సీల వివాదంపై ఆరా తీశారు.జరిగిన ఘటనపై పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు హజరయ్యారు.నిసార్ అహ్మదుకు సాదర స్వాగతం పలికారు.నాయకులను పలకరించి,యోగక్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం నిమ్మనపల్లెలో జరిగిన ఫ్లెక్సీల వివాదంపై నాయకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని,గతంలో జగన్మోహన్ సిఎంగా అందించిన సంక్షేమ,అభివ ృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలని,కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలని సూచించారు.మళ్లీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని అందుకోసం అందరూ కలిసి పని చేద్దామన్నారు. చిన్న,చిన్న వివాదాల కారణంగా కేసులు నమోదయ్యేలా చూసుకోవడం,తద్వారా కార్యకర్తలు,నాయకులు ఇబ్బందులు కలిగి విధంగా చేయవద్దని సూచించారు.ఇప్పుడు కూటమి పాలనలో ఇబ్బందులు పడే కార్యకర్త,నాయకుల వివరాలు డిజిటల్ బుక్ లో నమోదు చేయడం జరుగుతుందని,జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటానే వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు.మన పథం అభివ ృద్ధి అని,మన లక్ష్యం మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని సిఎం చేయడమేనన్నారు.అభివ ృద్ధి,సంక్షేమానికి మళ్లీ వైసిపి ప్రభుత్వామే రావాలని ప్రజలు కోరుతున్నారని,ఇందుకు అనుగుణంగా మనం ప్రజలకు చేరువ కావాలని వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి,రమణా రెడ్డి,రెడ్డిశేఖర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, హేమంత్,జయప్రకాష్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,దయాకర్ రెడ్డి,రఫీ,షరాఫత్, నూర్ మొహిద్దీన్,నాగరాజ్,వెంగంవారిపల్లి శ్రీనివాసులు రెడ్డి,వెంగంవారిపల్లె,దావూద్,శ్రీనివాసులు రెడ్డి,హెూటల్ రఫీ,నరేష్,యోగానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం కోసం" ఆర్ ఆర్" బంద్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తమ న్యాయమైన కోరికను నెరవేర్చాలంటూ, గతంలో మా ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని గుర్తించి జిల్లా కేంద్రంగా ప్రకటించి రాజంపేట ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని రాజంపేట జిల్లా కేంద్ర సాధన జేఏసీ పిలుపుమేరకు మంగళవారం చేపట్టిన బంద్ కు ప్రజలు సంపూర? మద్దతు అందించారు. మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి ఎక్కడ బస్సులు అక్కడ ఆగిపోవడంతో పాటు, ఎక్కడ ఒక్క దుకాణం గాని, వ్యాపారం గాని కొనసాగించకుండా అటు వ్యాపారస్తులు,ఇటు ప్రజలు సంపూర? సహకారం అందించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ఓకే నినాదంతో ప్రతి ఒక్కరూ సంపూర? మద్దతు అందించడంతో రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండలాలలో కూడా ప్రజలు స్వఛరేదంగానే బంద్ పాటించారు.

**అన్ని వర్గాలు,పార్టీలు ఒక్కటే మాట**

మంగళవారం జరిగిన రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల బందులో అన్ని పార్టీలు, అన్ని వర్గాలు కులాలు ఏకమై ఒక్కటే మాట ప్రకారం రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాల్సిందే అని నినదిస్తూ ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రశాంతంగా స్వఛరేదంగా బందు కొనసాగేలా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారిపై బైఠాయించి కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించి తమ ప్రాంత ప్రజల ఆశలను, ఆశయాలను, తమకు జరిగిన అన్యాయాలను తెలియజేస్తూ రాజంపేట ప్రాంతానికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు.



**అవసరమైతే రాజీనామాలకు" సై"**

రాజంపేట జిల్లా కేంద్రం కోసం అవసరమైతే రాజీనామాలకైనా సిద్ధమని, పదవులతో పాటు పార్టీలకు కూడా రాజీనామా చేసి రాజంపేట జిల్లా సాధనే ధ్యేయంగా పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు.ప్రాంతం కంటే పదవులు ముఖ్యం కాదని, వైసీపీ నాయకులను రాజీనామా చేయడం అనడం కంటే జిల్లా సాధన కోసం అన్ని పార్టీల నాయకులు రాజీనామాలు చేసి ప్రభుత్వానికి రాజంపేట జిల్లా విషయంలో అనుకూల నిర?యం వచ్చేలా పని చేద్దామని, రాబోయే రోజుల్లో రాజంపేట జిల్లా సాధన కోసం ఎటువంటి పోరాటాల కైనా, త్యాగాలకైనా సిద్ధమని వారు తెలియజేశారు. మంగళవారం రాజంపేట రైల్వే కోడూరు బంద్ సంపూర?ంతోపాటు టిడిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్ నాయకులతోపాటు ప్రజలు విద్యార్థి సంఘాలు, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు ఇలా,,,రావా రోగాలు అలా,,

**(మొదటి పేజీ తరువాయి)**కాలంగా మంచినీటి పైపులైన్లు మురికినీటి కాలువల్లో అమర్చారు.దీంతో మురికినీరు కలిసిన త్రాగునీరు వలన రోగాలు ప్రబలుతున్నాయి.గ్రామప్రజలు పంచాయతీ అధికారులతో మొరపెట్టుకున్నా వారు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగి ఎన్నిసార్లు పైప్ లైన్ మార్చాలని వేడుకున్న అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, పైపులైన్లు మార్చకపోతే పైఅధికారులకు పిర్యాదు చేస్తామన్న పట్టించుకోవడం లేదంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఏదిఏమైనా ఈవూరు ప్రజల సమస్యలు అధికారులకు గాని,నాయకులకు గాని పట్టడంలేదని దుమ్మెత్తిపోస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పరిశీలించి పైపులైన్లు మార్చాలని కోరుతున్నారు.

**CHANGE OF NAME**

I, YERUKALA SUJATHAMMA, W/O DAYALA SIVA REDDY, residing at D.NO. 3-146-14-5, Chowdeswari Nagar, Behind Chowdeswari Temple, Neerugattuvaripalle, Madanapalle, Annamayya District, Andhra Pradesh - 517325, hereby declare that I have changed my name from YERUKALA SUJATHAMMA to DAYALA SUJATHA. Henceforth, I shall be known and identified as DAYALA SUJATHA W/O DAYALA SIVA REDDY for all official and legal purposes including correction in my passport records.





## అదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం

**- హాజరైన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని అదిత్య ఇంజినీరింగ్ కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్.ఆసిఫ్ అలీషా సమన్వయకర్తగా విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.గణితం ఇంజినీరింగ్,సాంకేతిక రంగాలతోపాటు దైనందిన జీవితంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.విద్యార్థులు తార్కిక ఆలోచన,సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి,విభాగాధిపతి మాట్లాడుతూ విద్యార్థుల అకడమిక్ అభివృద్ధిలో గణిత శాస్త్ర ప్రాధాన్యతను వివరించారు.గణితంలో పునాది బలంగా ఉంటే ఉన్నత చదువులు మరియు వృత్తి జీవితంలో విజయం సాధించవచ్చన్నారు.అదేవిధంగా డాక్టర్ యు.ఆనంద రెడ్డి,గణిత శాస్త్ర ప్రొఫెసర్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గణితం పరిశోధన,ఆవిష్కరణలు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం గణిత క్విజ్ పోటీను నిర్వహించారు.ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.క్విజ్ పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.తద్వారా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి మరియు పోటీ స్ఫూర్తి మరింత పెరిగింది.ఈ కార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగానికి చెందిన అన్ని అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇలాంటి అకడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.చివరగా కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్.ఆసిఫ్ అలీషా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.

## శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్సై నరసింహుడు విద్యార్థులకు శక్తి యాప్ పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 'డిజిటల్ అరెస్ట్' బెదిరింపులకు భయపడవద్దు.గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదు.వేధింపుల నివారణకు 'శక్తి యాప్' వాడకం,చిన్నపిల్లలపై అకృత్యాలను అరికట్టే 'పోక్సో' చట్టంపై, బాల్యవివాహాలపై ప్రజలను చైతన్యపరిచారు.మైనర్ డ్రైవింగ్‌పై నిఘా ఉంచామని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు.అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు, ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ యాప్‌పై ప్రయోజనాలు సేవలు తెలుసుకో వాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవ చ్చున్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు.యాప్‌పై ప్రయోజనాలు సేవలు తెలుసుకో వాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవ చ్చున్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు. తమ పరిధిలో ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనిస్తే వెంటనే 112 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, శక్తి టీం వీణ కుమారి,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్.బి.ఐ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

**- బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో కస్టమర్స్ రిలేషన్షిప్ ప్రోగ్రాం**

**- ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ గల ఎస్బిఐ బ్యాంకు బ్రాంచ్ నందు మేనేజర్ మంగళ గౌరీ ఆధ్వర్యంలో కస్టమర్స్ రిలేషన్షిప్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.బ్యాంకు బ్రాంచ్ ఖాతా దారుల సమావేశానికి బ్యాంకు బ్రాంచ్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ మంగళ గౌరీ మాట్లాడుతూ ఖాతాదారులకు సకాలంలో మెరుగ్గా సేవలు అంతరాయం లేకుండా అందించడం జరుగుతుం దన్నారు. వినియోగ దారులకు ఎలాంటి సందేహాలు,సమస్యలు ఉన్న సిబ్బంది దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఖాతా దారులకు బ్యాంకులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.సైబర్ క్రైమ్,గోల్డ్ లోన్స్,బ్యాంకు సేవల గురించి ఆరా తీశారు.అనంతరం మదనపల్లె సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ వయోవృద్ధులకు సంబంధించిన విషయాలలో బ్యాంకు మేనేజరు,సిబ్బంది స్పందన చక్కగా ఉందని,సీనియర్ సిటీజన్లకు మర్యాదగా పలకరిస్తూ సేవలు అందిస్తూ ఏదేని అసౌకర్యం ఉంటే వారికి తెలియజేస్తే బ్యాంకు మేనేజర్ తక్షణమే పరిష్కారం చూపుతున్నారని తెలిపారు.బ్యాంకు సిబ్బంది కూడా అంకితభావంతో సేవలు అందిస్తూ వినియోగదారులకు సంతృప్తి కలిగిస్తున్నారని ప్రశంసించారు.సీనియర్ సిటీజన్స్ విషయంలో బ్యాంకు మేనేజర్ సొంత కుటుంబ సభ్యరాలుగా వయోవృద్ధులను సత్వర సేవలు,సమస్యలు త్వరితగతిన బ్యాంకు సిబ్బంది ద్వారా పరిష్కరించడం జరుగుతోందన్నారు.వయో వృద్ధుల పట్ల బ్రాంచ్ మేనేజర్ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,బ్యాంకు సిబ్బంది,బ్యాంక్ వినియోగదారులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష సందర్శనతో రైతులకు పకృతి వ్యవసాయంపై అవగాహన

**- చెన్నే కొత్తపల్లిలో ప్రకృతి వ్యవసాయంపై రైతులతో ముఖాముఖి**

**- పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ వెల్లడి**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా కలెక్టివ్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న పకృతి వ్యవసాయం గురించి తంబళ్లపల్లి మండలం,గుండ్లపల్లి రైతులకి ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం కోసం రామగిరి మండలం చెన్నే కొత్తపల్లికి ప్రత్యేకంగా బస్సులో తీసుకెళ్లి అక్కడి రైతులతో ముఖాముఖి ఏర్పాటు చేసి మాట్లాడించడం జరిగిందని పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ స్పష్టం చేశారు.ప్రకృతి వ్యవసాయంలో అవలంబిస్తున్న పద్ధతులు,వారు పండించిన పంటలను క్షేత్రస్థాయిలో రైతులు పరిశీలించి అవగాహన పెంచుకున్నారు. అంతేకాకుండా తక్కువ పెట్టుబడితో అధికంగా ఆదాయాన్ని గడించడం గురించి తెలుసుకొన్నారు.అనంతరం గుండ్లపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని చెన్నే కొత్తపల్లి తరహాలో పంటలసాగును ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించడానికి తాము ముందుకు రావడం పట్ల రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ సత్యసాయి జిల్లా చెన్నే కొత్తపల్లిలో స్థానిక రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటలను తంబళ్లపల్లె నియోజకవర్గంలో రైతాంగానికి పరిచయం చేసి తద్వారా రైతు కుటుంబాలలో నూతన ఆవిష్కరణలతో ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా వారిని ప్రోత్సహించడం జరుగుతోందని తెలిపారు.ప్రస్తుతం వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయి రైతులు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి నెలకొన్నదని గుర్తుచేశారు.అంతేకాకుండా పంటల సాగులో రసాయనిక ఎరువులు,క్రిమిసంహారక మందులు మోతాదుకు మించి వాడడం వల్ల వినియోగదారులకు అనారోగ్య సమస్యలు అధికమై ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో ఆటు వ్యవసాయని నమ్ముకున్న రైతాంగానికి,ఆహారం తీసుకుంటున్న వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం తాము మహాయజ్ఞం తలపెట్టామన్నారు.ఈ దిశగా రైతాంగాన్ని ఆలోచింపచేస్తూ అనుసరించే విధంగా వారిని ప్రేరేపిస్తున్నామన్నారు.డబ్బుతో కొనలేనిది ఆరోగ్యం మాత్రమేనని,ఆరోగ్యం కావాలంటే ప్రకృతి వ్యవసాయమే శరణ్యం సూచించారు.

## బెల్లు ఏ.ఐ కంపెనీతో మిట్స్ యూనివర్శిటీ అవగాహన ఒప్పందం

**- ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ వెల్లడి**



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము వారు మదనపల్లెకు చెందిన బెల్లు ఏ.ఐ కంపెనీ వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మిట్స్ కళాశాల పూర్వ విద్యార్థులయిన బెల్లు ఏ.ఐ కంపెనీ సిఈఓ బి.సంతోష్ నాయక్,బెల్లు ఏ.ఐ మెంబర్ కె.సాయి గణేష్ మరియు సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ ఎమ్.శ్రీదేవిలు అవగహన ఒప్పందంపై సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో బి.సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ఆధారంగా మానవ సమాన లక్షణాలతో కూడిన హ్యూమనైడ్ రోబోట్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్ట్ కోసం దేశవ్యాప్తంగా డేటా సేకరణ చేయడానికి బెల్లు ఏఐ సంస్థకు సుమారు రూ.80 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఈ ఒప్పందం ద్వారా ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపే విద్యార్థులకు చెల్లింపు గల ఇంటర్న్‌షిప్‌లు,వారు చేసిన పనికి సర్టిఫికెట్లు అందించడంతో పాటు,పరిశోధనలో ఆసక్తి మరియు కొత్త విషయాలను అన్వేషించాలనే తపన ఉన్న విద్యార్థులను తమ పరిశోధనా కార్యక్రమాల్లో భాగస్వాములుగా తీసుకొని వాస్తవ ప్రాజెక్ట్ పనుల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని తెలిపారు.విభాగాధిపతి డాక్టర్ ఎమ్.శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు,అకాడమిక్ ప్రాజెక్టులు,ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫర్‌లలో అవకాశాలను అందించడం విద్యా మరియు వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహించడం,రోబోటిక్స్ వంటి అత్యాధునిక రంగాల్లో ప్రయోగాత్మక అనుభవం పొందుతూ భవిష్యత్తు పరిశ్రమ మరియు పరిశోధన అవసరాలకు మరింత సిద్ధమవుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.నిత్య,కో-కోఆర్డినేటర్లు టి.తంగరసన్, జి.ముత్తుగురునాథన్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు





**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని బి.కొత్తకోట వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ,ఒకటో సచివాలయం వైసిపి మాజీ కన్వీనర్ జి.చాంద్ బాషా,బీసీ కాలనీ బావాజాన్ తదితరులు మంగళవారం నియోజకవర్గం కేంద్రమైన తంబళ్లపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై వారు కాసేపు చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని,ఇప్పటి నుండే కష్టపడి పని చేయాలని సూచించారు.త్వరలో జరుగబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపును కృషి చేయాలన్నారు.అదేవిధంగా 2029లో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో తిరిగి పార్టీని గెలిపించుకొని మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.కష్టకాలంలో పార్టీ నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## కేవీ పల్లిలో ఎంపీ మిథున్ రెడ్డి ఆత్మీయ సమావేశం





**కేవీ పల్లి, మేజర్ న్యూస్ :**పీలేరు నియోజకవర్గం కేవీ పల్లి మండలం కేవీ పల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణం లో బుధవారం మధ్యాహ్నం వైసీపీ నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంకి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కె.వి పల్లి,పీలేరు మండలాల ఇన్చార్జ్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ మైనింగ్ డైరెక్టర్ హరీష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 2 సంవత్సరాల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం లో పూర్తిగా విఫలం అయింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ విదేశాలకు వెళ్లడం పారిశ్రామికవేత్తలు ఆహ్వానించడం వారికి ఏపీ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి నిరుద్యోగుల నిర్మూలన చేస్తామని ప్రకటిస్తున్నారు అది సంతోషకరమైన విషయం అయితే సంక్షేమ పథకాల కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎలాంటి సహాయం అందించడం లేదు వైసిపి పాలనలో చేసిన అభివృద్ధి పనులపై బకాయిలన్నీ నిలిచిపోయాయి దాన్నిపై చంద్రబాబు ఎలాంటి ప్రకటన చేయలేదు కాంట్రాక్టర్లు గత ప్రభుత్వ పాత బకాయిలపై నిరీక్షిస్తున్నారు. గతంలో ఇండ్లు కట్టడం చేపట్టిన ఇంత వారికి వరకు బిల్లులు ఇవ్వలేదు ఆర్ బి కే సచివాలయాల గ్రామీణ వైద్యం నిర్మించిన భవనాలకు ఇంతవరకు బిల్లులు చెల్లించ లేదు అని కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు అని ఈ విషయంలో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకుంది అని మిథున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై వారి యొక్క సమస్యలను అర్జీ రూపంలో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్కువగా రెవిన్యూకు సంబంధించినటువంటి సమస్యలు ఎక్కువగా ఉండడంతో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లేకపోవడంతో సమస్యల పరిష్కారానికి నోచుకోలేదు అని పలువురు వాపోయారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బి.కొత్తకోటకు విచ్చేయనున్న ఎంపీ,ఎమ్మెల్యేలు

**- ప్రజల నుండి అర్జీలు స్వీకరణ**



**- మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్ అహ్మద్ వెల్లడి**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి,శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు నేడు అనగా బుధవారం బి.కొత్తకోటకు విచ్చేయనున్నారని మాజీ ఎంపీపీ,వైసిపి నాయకులు పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10.30 గంటల నుండి బి.కొత్తకోట మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు.అదేవిధంగా మండలంలో అభివృద్ధి పనులపై ఆరా తీయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకొని,తమ సమస్యలు తెలియజేయాలన్నారు.వైసిపి నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## బిజెపి బలోపేతానికి యల్లంపల్లి ప్రశాంత్ కృషి అమోఘం

**- పుట్టినరోజు వేళ కొనియాడిన ఆ పార్టీ నాయకులు**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ జన్మదిన వేడుకలు మదనపల్లి రూరల్ మండలం,సిటిఎం గ్రామం,హరి డిఫెన్స్ కోచింగ్ సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కూటమి పార్టీల నాయకులు మరియు విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులం దరూ యల్లంపల్లి ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవ,సామాజిక సేవలో మరింత ముందుకెళ్లి గ్రామీణ ప్రాంతంలో మరిన్ని విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ తనపై పార్టీ నాయకులు,కార్యకర్తలు చూపిన అభిమానాన్ని చిరకాలం గుర్తుపెట్టు కుంటానన్నారు.భవిష్యత్తులో భాజపా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ డాకరాజు రెడ్డి రాంప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చల్లా నరసింహులు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మదనపల్లి మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ చల్లా శ్రీనివాసులు,తెలుగు యువత నాయకులు రాజశేఖర్,మిట్టపల్లి రాజు,రాయలసీమ స్టూడెంట్స్ ఫెడరేషన్ కన్వీనర్ వలిపి ఉత్తన్న,బిజెపి మదనపల్లె మండల అధ్యక్షుడు తరిగొండ వెంకటరమణారెడ్డి మరియు బిజెపి యువ నాయకుడు శివప్రసాద్,డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ మరియు నేషనల్ రన్నింగ్ ఛాంపియన్ హరిప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.





## జె ఎ సి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**- స్వచ్ఛందగా పాల్గొన్న ప్రజలు, విద్యార్థులు**

**- వర్తక, వ్యాపార సంస్థలు సంఘీభావం**

**- మండలంలో బంద్ సంపూర్ణం**

**-పార్టీలకు అతీతంగా నాయకులు ముందడుగు**

**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలనే కోరికతో గత 13 రోజులుగా నిరవధిక దీక్ష చేస్తూ జిల్లా ఆకాంక్ష బలంగా వినపడేలా చేస్తున్న కూటమి నాయకులు మంగళ వారం రైల్వే కోడూరు, రాజంపేట నియోజక వర్గం లలో బంద్ కు పిలుపు నిచ్చారు. అందులో భాగంగా నందలూరు మండలం లోని ప్రజలు, వర్తక , వ్యాపార సంస్థలు , విద్యార్థులు, నాయకులు పార్టీ లకు అతీతంగా పెద్ద ఎత్తున శాంతియుత వాతావరణంలో ఉద్యమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు , విద్యార్థులు స్వచ్ఛంద తమకు రాజంపేట ను జిల్లా కేంద్రం గా ప్రకటించాలని కోరుతూ బస్టాండ్ లోని నాలుగు రోడ్ల పెద్ద ఎత్తున మానవహారం చేశారు , వర్తక వ్యాపార సంస్థలు తమ సంఘీభావం తెలుపుతూ దుకాణాలు పూర్తిగా మూసి వేయడం జరిగింది. కూటమి నాయకులు ముందుగానే విద్యా సంస్థలు మూసివేయాలని వినతి పత్రాలు ఇవ్వడంతో అన్ని ప్రవేటు, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లకు విద్యార్థులు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యేద్దల విజయ సాగర్, కన్యక చెరువు నీటి సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణు గోపాల్, సింగిల్ విండో అధ్యక్షుడు పసుపులేటి ప్రవీణ్, నందలూరు సర్పంచ్ రాము, అన్నమయ్య జిల్లా వక్స్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, టిడిపి రాష్ట్ర బి సీ కార్యదర్శి తాటి సుబ్బరాయుడు, జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కార్యవర్గ సభ్యులు వాసు, మండల నాయకుడు కొట్టే శ్రీహరి, మస్తాన్ , నందలూరు ఉప సర్పంచ్ ఇబ్బు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, అల్విన్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ

**-అనారోగ్యంతో మృతి చెందిన సుబ్బమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయూత**

**-ముస్లిం మండల మైనార్టీ నేత షేక్ గౌస్ బాషా**

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** నిరుపేద ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన,పేరూరి సుబ్బమ్మ (70) అనారోగ్యాలతో సోమవారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబానికి ఆర్థికంగా రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ ఆర్థిక సహాయం చేశారని ముస్లిం మండల మైనార్టీ నేత షేక్ గౌస్ బాషా తెలిపారు ఈ సందర్భంగా ఆయనమండల కేంద్రమైన సిద్దవటంలో తన నివాసంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో నివాసం ఉన్న పేరూరి సుబ్బమ్మ అనారోగ్యాలతో వారి స్వగృహంలో మృతి చెందిందని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ ఆదేశాలతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించామని నిరుపేదల పట్ల ఆయన చూపిస్తున్న ప్రేమ అనురాగాలు ఎప్పటికీ నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు ఎంతోమందికి ఆయన ఆర్థికంగా అండగా నిలవడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని మండల ముస్లిం మైనార్టీ నేత షేక్ గౌస్ బాషా తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ముస్లిం మైనార్టీ నేత షేక్ మహమ్మద్ భాష (బాబి) తదితరులు పాల్గొన్నారు.





## ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ..

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మంగళవారం ఎస్టియు మండలశాఖ ఆధ్వర్యంలో ఎస్టియు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి ఎన్.వెంకటరమణ, శంకరయ్య లు విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ జి.అమరనాథ రెడ్డి, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రెటరీ శ్రీరాములు, జిల్లా కౌన్సిలర్ కె. రాజారెడ్డి, మండల అధ్యక్షులు ఖాదర్ వలి, మండల ప్రధాన కార్యదర్శి జయరాం రెడ్డి,నాయకులు శంకరప్ప, , ఉమ్మడి వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, శ్రీధరబాబు, నౌషాద్, రమణప్ప, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మంజులమ్మ, ఉమశంకర్ రెడ్డి, ఈశ్వరయ్య, వెంకటరమణ నాయక్, రఫీ, వేమనారాయణ నాయక్, గౌస్ బాషా, మోహన్ రెడ్డి, రెడ్డెప్ప, సుదర్శన్ రెడ్డి, మారుతీ ప్రసాద్, తులసి కుమార్, హరి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో లాభాలు.. పోర్డు డైరెక్టర్ లలితమ్మ.



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి రైతులతో మంగళవారం పోర్డు డైరెక్టర్ లలితమ్మ ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులతో పండిన పంటలతో నేటి పర్యావరణంతో పాటు మానవాళికి జరిగే నష్టాన్ని అధిగమించి నేడు ప్రకృతి వ్యవసాయమే పరమావధిగా రైతులు అనుసరించాలని అన్నారు. సత్యసాయి జిల్లా రామగిరి మండలం చెన్నై కొత్తపల్లి లో అక్కడి రైతుల ప్రకృతి వ్యవసాయంపై రైతులతో అధ్యయనం చేశారు. అక్కడి కలెక్టివ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అక్కడి వ్యవసాయ క్షేత్రంలో రైతులు ప్రకృతి వ్యవసాయంతో అరటి, వరి, మొక్కజొన్న, కూరగాయలు, పూల తోటలు తదితర పంటలు సైతం పంటలు పండించి అందరికీ ఆదర్శంగా నిలవడం అవగాహన పొందారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పశువుల పేడ ఎరువు, మూత్రం, వానపాముల ఎరువు,వేపాకు కషాయం తయారు చేసే విధానం పై అక్కడి రైతులను అడిగి తెలుసుకుని ఎలా తయారు చేయాలో ప్రత్యక్షంగా చూసి అవగాహన పొందారు. ప్రకృతి వ్యవసాయంతో పండిన పంటల ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పంటల అధిక దిగుబడి, ప్రకృతి వ్యవసాయ పంటల ధాన్యం, ఫల సాయం తో ఆరోగ్యం పెంపొందుతుందని అక్కడ రైతులు విశదీకరించారు. గుండ్లపల్లి రైతులు మా పంట పొలాల లో సైతం ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించి ఆదర్శంగా నిలుస్తామని అక్కడి రైతులతో సంతోషంగా చెప్పారు. భవిష్యత్తులో మానవాళి మనుగడకు ప్రకృతి వ్యవసాయ తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పంటలు పండించి ఆరోగ్యంతో పాటు పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత ఉందని లలితమ్మ సూచించారు. ఈ రైతు అవగాహన యాత్రలో కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, గుండ్లపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**- టీడీపి శ్రేణులకు సుగవాసి ప్రసాద్ బాబు సూచనలు**



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** త్వరలో జరుగబోవు స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు పెద్దమండ్యం టీడీపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇటీవల సుగవాసి ప్రసాద్ బాబును పార్టీ అధిష్టానం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమించింది. ఈ నేపథ్యంలో రాయచోటిలో మంగళవారం పెద్దమండ్యం టీడీపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకట రమణ ఆధ్వర్యంలో మండలం కార్యకర్తలు నేతలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి సత్తా చాటాలన్నారు. టీడీపి విజయంలో అందరు పాలుపంచుకోవాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని,కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి శ్రేయస్సుకు పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ,బిక్కా మధుకర్ యాదవ్,నారా శ్రీనివాసులు,కలిచర్ల శ్రీకర్ రెడ్డి,బాల సుబ్రహ్మణ్యం,బిక్కా రామ్మోహన్,చిన్న రెడ్డి బాషా,ఇస్మాయిల్ (చింటూ) సాంబ,అక్బర్,సిబ్యాల రమేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థను కాపాడేది న్యాయవాదులే

**- న్యాయవాదులు కోర్టుకు తల్లి లాంటి వారు**
**-ఐపిఎల్ డైరీల ఆవిష్కరణ సమావేశంలో జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి**





**రాయచోటి,మేజర్ న్యూస్:** కార్యనిర్వాహక వ్యవస్థలను సరైన మార్గంలో నడిపించి ప్రజాస్వామ్య విలువలను ప్రజల హక్కులనుకాపాడుతున్న న్యాయవ్యవస్థను కాపాడగలిగేది న్యాయవాదులేనని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ అధ్యక్షతన కోర్టు ఆవరణంలో , ఐపీసీ బి.ఎన్.ఎస్. తో పోల్చుతూ ఐ ఏ ఎల్ తీసుకొచ్చిన పుస్తకావిష్కరణ , న్యాయవాదుల డైరీల ఆవిష్కరణ సమావేశం లక్ష్మీపురం లోని కోర్టు ఆవరణంలో జరిగింది .జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుయోధన ముఖ్య అతిథులుగా పాల్గొని న్యాయవాదులు అందరికీ ఐ ఏ ఎల్ డైరీలను ఐపీసీ ని బిఎన్ఎస్ తో పోల్చిన పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి కృష్ణన్ కుట్టి మాట్లాడుతూ కోర్టుకు న్యాయవాదులు తల్లి లాంటివారని న్యాయవాదుల నుండే న్యాయమూర్తులు చాలా చట్టపరమైన విషయాలు తెలుసుకుంటారని ఆయన అన్నారు . జూనియర్ న్యాయవాదులు కష్టపడిచట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే స్వతంత్రంగా ఎదగగలిగే పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ సుయోధన మాట్లాడుతూ ఐపిసి, బిఎన్ఎస్ చట్టాలను పోల్చుతూ ఐ ఏ ఎల్ తీసుకొచ్చిన న్యూ క్రిమినల్ లాస్ పుస్తకం న్యాయవాదులతో పాటు న్యాయమూర్తులకు కూడా చాలా ఉపయోగకరంగా ఉందని ఈ పుస్తకాన్ని తీసుకొచ్చిన భారత న్యాయవాదుల సంఘానికి ఆయన అభినందనలు తెలియజేశారు. రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయమూర్తులకు న్యాయవాదులు విధేయులుగా ఉంటూ చెప్పాలనుకున్న విషయాలను సమగ్రంగా న్యాయమూర్తులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి రెడ్డి బాషా ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్ ట్రెజరర్ ఆదిరెడ్డి నాయక్ లైబ్రరీ సెక్రటరీ టీవీ రమణ ఐఏఎల్ జాయింట్ సెక్రటరీ మిఠాయిగిరి ఖాదర్బాషా రాయచోటి బార్ అసోసియేషన్ 60 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.





## రాజంపేట జిల్లా కేంద్రం చేయాలంటూ చేసిన బంద్ విజయవంతం

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలంటూ మంగళవారం నిర్వహిస్తున్న బందు సంపూర్ణంగా విజయవంతం అయింది. వ్యాపారులందరూ స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. ఆఖరుకు ఆటోలు కూడా తిరగకుండా ఆటో కార్మికులే బందు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో కడప తర్వాత ఉన్న అతి పెద్ద ఆర్టీసీ బస్సు స్టాండు, డిపో అయిన రాజంపేట మూతపడింది. ఇందువల్ల మొత్తం బస్సులన్నీ ఆగిపోయాయి. పాత బస్టాండ్ లో ఆటో కార్మికులే ఆటోలు తిరగకుండా బందుకు సంపూర్ణంగా సహకరిస్తున్నారు. కూరగాయల మార్కెట్ పూర్తిగా మూతపడింది. పట్టణంలోని దుకాణాల మొత్తం మూతపడ్డాయి. తెల్లవారుజామున 5 గంటల నుంచి తెలుసుకోవాల్సిన దుకాణాలు కూడా ఎవరు తెరవలేదు. ప్రజలు వ్యాపార వర్గాల వారు వాహనదారులు కార్మికులు అన్ని వర్గాల వారు బందుకు సహకరిస్తున్నారు అన్ని రాజకీయ పార్టీల వారు కూడా బందుకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు అందువల్లనే బంద్ సంపూర్ణంగా పరిపూర్ణంగా కొనసాగుతోంది. రాజంపేట జిల్లా కేంద్రం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ బాగా కృషి చేస్తోంది. తెల్లవారుజాము నుంచి చలిని లెక్కచేయకుండా అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ బందుకు సహకరించాలని అన్ని వర్గాల వారిని కోరుతూ ముందుకు సాగుతున్నారు. ఈ బందుకు పోషిక పాత్ర వహించిన జేఏసీ నాయకులకు బందు విజయవంతం చేసినందుకు పలువురు అభినందించారు.

## ఐదవ తరగతి మ్యాస్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని





**చిట్వేల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సంబంధించి గణిత శాస్త్రంలో రామానుజన్ జయంతి సందర్భంగా ఏబీఎన్ ప్రసాద్, ఆయన పెద్ద కుమారుడు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జరిపే మ్యాస్ టాలెంట్ టెస్ట్ లో భాగంగా సాయి తేజ మ్యాస్ టాలెంట్ టెస్ట్ నిర్వహించిన పరీక్షల్లో మండల్ లెవల్ లో దేవ మాచు పల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఐదో తరగతి విద్యార్థిని జడపోలు చిహ్నిత, ప్రథమ బహుమతి సాధించింది. ద్వితీయ బహుమతి జి వెంకట జ్యోత్స్న తృతీయ బహుమతి సిరి చందన ,లు దక్కించుకున్నారు. ప్రాథమిక పాఠశాల దశలోనే గణితంలో అత్యుత్తమ ప్రదర్శన కనపర్చిన విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు పాఠశాల పిల్లల సమక్షంలో బహుమతులు ఇవ్వడం జరిగింది. చిన్నతనంలోనే గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఉపాధ్యాయులు, తిరుమల విశ్వనాథం, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు,




## జేపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన బందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జేపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌ను పరిశీలిస్తూ రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపిన లివైఎస్‌ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్%ఐ% మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల, రాజగోపాల్,ఎక్స్ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ,నారాయణమ్మ, ఎంపీటీసీ పుష్పలత, రత్తయ్య,మైనారిటీ నాయకులు మస్తాన్,కరీముల్లా, షఫీ,సమధాన్, గౌసియా, సుదర్శన్ రాజు, లక్కిరెడ్డి రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అండ్ సోషల్ జస్టిస్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం స్థానిక టోల్గేట్ వద్ద ఈరోజు నేషనల్ హ్యూమన్ రేట్స్ కమిషన్ అండ్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టిన రైల్వే కోడూరు మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ మరియు మహిళా మండలి అధ్యక్షురాలు చంగమ్మ, రైల్వేకోడూరు మండల జనరల్ సెక్రటరీ అల్లావుద్దీన్,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సౌత్ ఇండియా ప్రెసిడెంట్ షేక్ జుబైర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మహిళా విభాగం సౌందర్య, అన్నమయ్య జిల్లా మీడియా ఇంచార్జ్ మరియు నియోజకవర్గ అధ్యక్షులు, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను, అన్నమయ్య జిల్లా కన్వీనర్ రామయ్య , జిల్లా కో కన్వీనర్ సయ్యద్ సుహేల్, అన్నమయ్య జిల్లా జాయింట్ సెక్రెటరీ షానవాజ్ , రైల్వే కోడూరు యాక్టివ్ మెంబర్ మహేంద్ర మరియు రైల్వే కోడూరు జెఏసీ రైల్వే కోడూరు ఈ జెఏసి అధ్యాపకులు కరస్పాండెంట్లు ప్రిన్సిపల్ లు ప్రజలు ప్రజా సంఘాలు కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## 28న శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని తిరుపతిలోని విశ్వం సైనిక్ మరియు నవోదయ పోటీ పరీక్షల కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం శ్రీ శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ గణిత ప్రతిభా పరీక్ష విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడం,గణితంపై ఆసక్తిని పెంపొందించడం ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ పరీక్ష ప్రధాన లక్ష్యమని తెలిపారు.స్థానిక నారాయణ పాఠశాలలో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ పరీక్షకు 5వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతులు వారీగా నగదు బహుమతులు అందజేయబడుతాయన్నారు.మొదటి బహుమతిగా రూ.15 వేలు,ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు,తృతీయ బహుమతిగా రూ.5 వేళతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నట్లు సొసైటీ సభ్యులు తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు 8686763222, 9701264504,9959179877 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.






## రైల్వే కోడూరులో పార్టీలకతీతంగా బంద్ వందకు వంద శాతము విజయవంతం

### -మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం






**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో అన్ని ప్రధాన పార్టీలకతీతంగా నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం అంచనాలకు మించి ప్రజలు స్వచ్ఛంద బంద్ ను పాటించారని మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం తెలిపారు.అలాగే మందుల షాపులు,ఆసుపత్రులు తప్ప ఏ ఒక్క షాపు కూడా తెరవకుండా వివిధ వాణిజ్య సంస్థలు,హొటళ్లు,బ్యాంక్ లు ఆఫీసు లు,పాఠశాలలు పూర్తిగా సాయంకాలం వరకు మూసి వేశారు.రాజంపేట జేఏసి ఆధ్వర్యంలో బస్సులు డిపో నుండి బయటకు రాకుండా అడ్డుకొని బంద్ ను విజయవంతం చేసారని ఆమె అన్నారు. జిల్లా కేంద్ర సాధన సమితి సభ్యులు,అఖిల పక్ష నాయకులు మంగళవారం ఉదయం 4 గంటల నుండి ఈ బంద్‌ను పర్యవేక్షించి విజయవంతం చేసారు.ఈ సందర్భంగా ఆమె అందరికీ జాక్ తరపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుచున్నాము..అదేవిధంగా మైనార్టీ మహిళా నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగంతో పాటు మహిళలు, స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు నాయకత్వంలో పెద్ద ఎత్తున నిరాహార దీక్షలో పాల్గొని, ర్యాలీని విజయవంతం కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. కొండవీటి జ్యోతిర్మయి వారి కొన్ని బృందాలు అన్నమయ కీర్తనలు చక్కగా ఆలపించారు.ఇంత పెద్ద ఎత్తున బంద్ సక్సెస్ కావడానికి ప్రజలతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి , పోలీస్ డిపార్ట్ మెంట్ సిఐ లు ఎస్సైలకు పోలీస్ సిబ్బందికి కృత్ఞతలు తెలియ చేసారు. ఈ సందర్భంగా అందరం మా ఈ కష్టాన్ని కోరికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ని , ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాజంపేటను జిల్లా కేంద్రం చేయమని ముకుళిత హస్తాలతో వేడు కుంటున్నామని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం తెలియజేశారు.

## రైల్వేకోడూరులో బంద్‌కు వైసీపీ నాయకులు సంఘీభావం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో బంద్ కు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైసీపీ నాయకులు సంఘీభావం తెలిపారు.అలాగే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జేపీసీ వారి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ను పరిశీలిస్తూ రిలే నిరాహార దీక్షలో పాల్గొని వైఎస్‌ఆర్సిపి





రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు సంఘీభావం తెలిపేందుకు దీక్ష శిబిరానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, రమేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల, రాజగోపాల్,ఎక్స్ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ,నారాయణమ్మ, ఎంపీటీసీ పుష్పలత, రత్తయ్య,మైనారిటీ నాయకులు మస్తాన్,కరీముల్లా, షఫీ,సమధాన్, గౌసియా, సుదర్శన్ రాజు, లక్కిరెడ్డి రాజారెడ్డి తో పాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను, సృజనాత్మకతను వెలికితీయాలి

### -ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు
### -రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** విద్యార్థినీ, విద్యార్థుల్లోని దాగున్న నైపుణ్యాలను, సృజనాత్మకతను పాఠశాల యాజమాన్యం వెలికితీయాలని జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఎంతో ఉపయోగపడతాయని రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటంలోని శివ సాయి హైస్కూల్లో మంగళవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నైపుణ్యముతో తయారు చేసిన గణితశాస్త్రం లోని వివిధ భాగాల 50 ప్రాజెక్టులను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అధ్యాపకులు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటుగా అన్ని రంగాల్లో ముందుండే విధంగా నైపుణ్యాని పెంపొందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఎంతోగానో దోహదపడతాయన్నారు. గణితశాస్త్రంలో ఉన్నటువంటి ప్రాజెక్టులను గుర్తించి వాటి నమూనాను తయారు చేయడంలో విద్యార్థులు గత పది రోజుల నుంచి చాలా కష్టపడ్డారన్నారు. ప్రధానంగా పాఠశాల కరస్పాండెంట్ సేవలు అద్భుతంగా ఉన్నాయని ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని ఆయన తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ముందుకు వెళుతున్నామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటుగా అన్ని రంగాల్లో ముందుండేలా వారిలోని మేధోశక్తి పెంచేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత లెక్చరర్ అయ్యవారు నాయుడు, సుబ్రమణ్యం, మల్లు , కే రాజేష్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## రాజకీయాల్లో నిస్వార్ధమైన సేవకుడు పఠాన్ ఖాదర్ ఖాన్

### - ఘనంగా సన్మానించిన కూటమి నాయకులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ని మంగళవారం కూటమి నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి సారథ్యంలో విజయభారతి విద్యాసంస్థల అధినేత సేతు నల్లుస్వామి సమక్షంలో చల్లపల్లి నరసింహారెడ్డి స్వగృహంలో జరిగింది. పార్టీకి పఠాన్ ఖాదర్ ఖాన్ చేసిన సేవలకు గుర్తింపుగా రాజంపేట పార్లమెంట్ పరిధిలో అత్యంత కీలకమైన ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఏ పార్టీలోనైనా సముచిత స్థానం లభిస్తుందనే విషయానికి పఠాన్ ఖాదర్ ఖాన్ నిదర్శనమని చల్లపల్లి నరసింహారెడ్డి పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు ఏ పార్టీలోనైనా గుర్తింపు వస్తుందనడానికి నిదర్శనం పఠాన్ ఖాదర్ ఖాన్ అన్నారు. అతని మానవతా దృక్పథంతో సామాజిక సేవ కూడా చాలా చక్కగా నిర్వహిస్తారని, కాబట్టి ఆయన రాజకీయంగా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, బర్నేపల్లి రవికుమార్, మోహన, బైసాని రమేష్ వర్మ, నాగరాజు మరియు జిల్లా బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి



**సంబేపల్లి,మేజర్ న్యూస్:** సంబేపల్లి మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ నందు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోస్ట్ మాస్టర్ శ్రీరాములు మంగళవారం తెలిపారు. సంబేపల్లి పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల ఆధార్, ఫోన్ నెంబర్ లింక్ చేయడం, చిరునామా మార్పు తదితర ప్రక్రియలను నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు తప్పనిసరి అయినందున పోస్ట్ ఆఫీస్ లలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేశారని సేవలను మండల ప్రజలు సద్వినియోగం మండల ప్రజలుచేసుకోవాలన్నారు. ఈ కేంద్ర గ్రామ సచివాలయాల ద్వారానే కాకుండా పోస్ట్ ఆఫీసుల ద్వారా పూర్తిస్థాయిలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**రాయచోటి,మేజర్ న్యూస్:** దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నకు కూడ అంతే ప్రాముఖ్యత ఉంటుందని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా విఆర్డిఎస్ సంస్థ ఆధ్వర్యంలో రాయచోటి రూరల్ పరిధిలో దిగువ అబ్బవరం పంచాయతీలోని గోపాల్, చంద్రశేఖర్ నాయుడు అనే రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు కానీ అన్న దాతల జీవితాలు భోరోసా లేని పరిస్థితి ఉందన్నారు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు. ఈ రోజు దేశ వ్యాప్తంగా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు పుణ్యమేనని తెలిపారు. అలాంటి రైతు ఆరు నెలలు కష్టపడినా ఫలితం చేతికి దక్కుతుందనే నమ్మకం లేదు. మరో వైపు అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉంటుందన్నారు. గ్రామాల్లో దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా ఉండేందుకు రైతులు నేరుగా వారి సరుకులను మార్కెట్ కు తీసుకువచ్చి గిట్టుబాటు ధర అమ్ముకునేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో రైతులు ఒక వైపు అప్పుల బాధతో మరో వైపు పంట నష్టాలు, పండే పంట కొనుగోలు లేక పలు అవస్థలు పడుతున్న గత, ప్రస్తుత ప్రభుత్వాలు స్పందించకపోవడం విచారకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ రాజు పాల్గొన్నారు.







## సస్యరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం కే ఆర్ కండ్రిక

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలంలో మామిడి రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మామిడిలో పూత, పింద దశలలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం. కే. ఆర్. కండ్రిక గ్రామం రైల్వే కోడూరు మండలం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత, పిందె దశలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతుల, సస్యరక్షణ చర్యలు పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ జి సందీప్ నాయక్, శాస్త్రవేత్త (తెగుళ్ళ విభాగం) వారు మాట్లాడుతూ మామిడిలో పూత ప్రారంభ దశలో 13-0-45 ఏ 5 గ్రాములు ం యూరియాఏ 10 గ్రాములు లీటరు నీటి కలిపి పై పాటుగా పిచికారి చేయడం వలన పూత త్వరగా రావడానికి దోహదపడుతుందని సూచించారు. అలాగే మామిడిలో సూక్ష్మ పోషక మిశ్రమం లేదా అర్క మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి మామిడి పిందకట్టే దశలో మరియు కాయలు ఊరేదశలో ఒకసారి పైపాటుగా పిచికారి చేయాలని సూచించారు. మామిడిలో పూత మొదలయ్యే ముందు ఇమిడాక్లోప్రిడ్ ఏ 0.3 %ఎశ్రీ% ం వేప నూనె 1500 %జూజూఎఏ 5 ఎశ్రీ% ం కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటి కలిపి పైపాటుగా పిచికారి చేయడం వలన పూత ప్రారంభ దశలో ఆశించి తేనె మంచు పురుగు, తామర పురుగు మరియు ఆకుమచ్చ తెగులు ను సమర్ధవంతంగా యాజమాన్యం చేయవచ్చని సూచించారు. అంతేగాక మామిడి పంట ఆశించే పండు ఈగను సమర్ధవంతంగా యాజమాన్యం చేసుకోవడానికి పండు ఈగను ఆకర్షించే %చీదీూ×=%, బెంగళూరు రూపొందించిన పండు ఈగ బుట్టలను వినియోగించాలని సూచించారు. సువెన్ అగ్రో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ కొండా రెడ్డి ఆయిల్ పంట ప్రాధాన్యత, ఆవశ్యకత, సాగు చేసే విధానము, ప్రభుత్వం నుండి రైతులకు అందించే సబ్సిడీ వివరించడంతోపాటు ఈ ప్రాంతంలో మామిడికి ఆయిల్ పామ్ పంట ప్రత్యామ్నాయ పంట అని, రైతులు ఎవరైనా ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి గలవారు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. భాస్కర్ , ఉద్యాన అధికారి, రైల్వే కోడూరు మండలం వారు మాట్లాడుతూ ఉద్యాన శాఖ తరపున అమలు చేయుచున్న పథకాలు మరియు రాయితీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు అంజలి, దినేష్, రూపేష్ నాయక్, హరి ప్రసాద్ మరియు ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

## సాయి ఇంజనీరింగ్ కళాశాలలో లైంగిక వేధింపులపై అవగాహన

**రామాపురం, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల్లో భద్రత, గౌరవం, పరస్పర మర్యాద మరియు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మంగళవారం నాడు లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సురక్షితమైన, సమానత్వంతో కూడిన విద్యా వాతావరణాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత మరియు శిశు సంక్షేమ శాఖ, అన్నమయ్య జిల్లా కు చెందిన సైకో-సోషల్ కౌన్సిలర్ శ్రీమతి అత్తర్ ఫీమా అంజుమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ లైంగిక వేధింపులు శారీరకంగా మాత్రమే కాకుండా మాటల ద్వారా, హావభావాల ద్వారా, సంకేతాల ద్వారా మరియు డిజిటల్ మాధ్యమాల్లో కూడా జరుగుతాయని తెలిపారు. ముందస్తు అవగాహనే ఉత్తమ నివారణ అని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో, అప్రమత్తంగా, భయపడకుండా ఉండాలని, విద్యార్థులు గౌరవంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సురక్షిత క్యాంపస్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు అందరూ కలిసి అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో లింగ సున్నితత్వం పెరిగిందని, మానసిక ధైర్యం మరియు ఆత్మవిశ్వాసం మెరుగుపడిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ విభాగాధిపతి కే. విశాలాక్షి, అధ్యాపకురాలు సునీత, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# అన్నమయ్య జిల్లాగా రాజంపేట ప్రకటించాలి

### -స్వచ్ఛందంగా మూసివేసిన దుకాణాలు

**చిట్వేలి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ను ప్రకటించాలని చేపట్టిన జేఏసీ ఉద్యమం ప్రశాంతంగా సాగింది. కొత్త బస్టాండ్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు నినాదాలు చేస్తూ జేఏసీ నాయకులు సంఘాల సహకారంతో ప్రజల మద్దతు కూడగట్టి వర్తక వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు బంద్ చేశారు. జేఏసీ నాయకులు గా డి ఇంతియాజ్ అహ్మద్, సమ్మెట వీరాంజనేయ రాజు, తిరుమల రెడ్డయ్య నాయుడు, ముని రావు, వెంకటసుబ్బయ్య నాయి, సునీల్, టీవీఎస్ సుబ్రహ్మణ్యం, వర్తకులు సంఘాలతో కలిసి వారు మాట్లాడుతూ మన అందరి బంగారు భవిష్యత్తు కోసం చేస్తున్న ఈ యొక్క శాంతియుత ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఉద్యమిస్తే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప మన హక్కు కోసం వెనకటి తరాల మన బిడ్డల కోసం జిల్లా సాధన సాధించేవరకు కుదిరితే పరిగెత్తుతాం లేకపోతే నడుద్దాం అది చేతకాకపోతే పాకుతూ పోదాం అంతేకానీ ఒకే చోట అలా కదలకుండా ఉండిపోకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆగదని తెలియజేశారు. అన్ని విధాల అనుకూలమైన రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. 120 సంవత్సరాల క్రితమే అన్ని వసతులు ఏర్పాటు చేసిన ఘనత రాజంపేటకు ఉందని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలనలో రాజంపేటను గుర్తించిన ఘనత ఉందన్నారు. కూటమి ప్రభుత్వం గుర్తించాలని బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. శాంతియుత ర్యాలీలో స్వచ్ఛందంగా మూసివేసి దుకాణదారులు వర్తకులు పలు సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనను తలెత్తకుండా చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, వారి సిబ్బందితో ర్యాలీ పొడవున గట్టి ఏర్పాట్లు చేశారు.



## నారా లోకేష్ ను కలిసిన బంజార నాయకుడు

**సంబేపల్లి,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఐటి విద్యాశాఖ మంత్రినారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా బంజార నాయకుడు ఎం .జయరాం అఖండ నాయక్ కలిశారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బంజారా సమస్యలపై వివరించినట్లు తెలిపారు. తా%శీ%డాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శెట్టిపల్లి పెద్ద బిడికి గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

## కువైట్లో మృతి చెందిన శిరీష కుటుంబానికి ఆర్థిక సాయం



**వీరబల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గురప్పగారి పల్లి పంచాయితీ మద్దెల మాలపల్లి కి చెందిన శిరీష ఇటీవల 14 రోజుల కిందట కువైట్లో అనుమానస్పదంగా మృతి చెందింది.. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె భర్త కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆమె బంధువైన అజయ్ గల్ఫ్ లో ఉంటూ ఆమె మరణం పై ఆరాతీసి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులు ఆలోచించి వీరికి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని ఉద్దేశంతో తమ మిత్రుడైన దర్బార్ భాష నీ కోరగా రూ.1 లక్ష ఆర్థిక సాయం చేశారు.అదే విధంగా తన మిత్రులతో కలిసి మరో రూ.1 వసూలు చేసి కడప కి చెందిన తన మిత్రులకు అందజేశారు.వారు మంగళవారం వారి కుటుంబ సభ్యులతో చర్చించి ఆ కుటుంబంలో గల కుమార్తె చరిత పేరు మీద స్థానిక పోస్ట్ ఆఫీస్ నందు దగ్గర ఉండి భీమా చేయించారు.. ముమ్మందు ఆ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, అదే విధంగా దాతలు ముందుకు వచ్చి తమ కుటుంబానికి న్యాయం చేయాలని మృతురాలి భర్త మల్లికార్జున కోరారు..ఈ కార్యక్రమంలో వీరబల్లి పోస్టు మాస్టర్ మనోహర్ రాజు,మండల %ాజ% సెల్ అధ్యక్షులు మద్దెల వెంకట రమణ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చైతన్య సంస్థ విద్యార్థులు,వృద్ధులకు అన్నవితరణ

**- వైసీపీ ఇంటలెక్చువల్ ఫోరం డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ ఎల్.రఘునాథ్ రెడ్డి**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం దేవతా నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు వైయస్సార్సీపి ఇంటలెక్చువల్ ఫోరం డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ ఎల్.రఘునాథ్ రెడ్డి అన్న యల్.వీరారెడ్డి భార్య కళావతమ్మ 9వ వర్ధంతి సందర్భంగా సంస్థలో చిన్నారులకు,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నప్రసాద వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి మాట్లాడుతూ నిరంతర దాతలు ఎల్.రఘునాథ్ రెడ్డి వారి కుటుంబంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో జరుపుకోవడం మరియు సంస్థ గురించి పలువురికి తెలియజేసి వారి ద్వారా సంస్థకు సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా కళావతమ్మ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని,వారి ఆశీర్వాదాలు ఎల్లవేళలా రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులందరిపై ఉండాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవ రెడ్డి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్య క్రమాలు అమోఘమని కొనియాడారు.అనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,ఎల్.రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకు సంస్థ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటలెక్చువల్ ఫోరం స్టేట్స్ జనరల్ సెక్రెటరీ వి.ఎస్ రెడ్డి,మాధవ రెడ్డి,వైఎస్సార్సీపీ కార్యకర్తలు,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.








# కార్యకర్తలే వైఎస్ఆర్సీపీ బలం

**- కార్యకర్తలు, నాయకులు శ్రేణులతో మమేకమైన ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలు**

**రాయచోటి, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సీపీ కార్యకర్తలే పార్టీకి ప్రాణమని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ,వైఎస్ఆర్ సీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలు స్పష్టం చేశారు. రాయ చోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో ఉన్న వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలు, నాయకులతో విస్తృతంగా సమావేశమై వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా



కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమైన నేతలు, వారి కష్టనష్టాలను శ్రద్ధగా విని, ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికార పార్టీ దాడులు, బెదిరింపులకు కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడవద్దని, ప్రజల పక్షాన పోరాడే వైఎస్ఆర్సీపీని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టంగా తెలిపారు.పార్టీని గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్న నేతలు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాత్మకంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సీపీ మరింత శక్తివంతంగా ప్రజల మధ్య నిలబడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# అభివృద్ధికి సరైన నిర్వచనం చెప్పిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**- ఆయన సారథ్యంలో శరవేగంగా నియోజకవర్గం అభివృద్ధి**

**- అభివృద్ధిపై మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదు**

**- తెలుగుదేశం పార్టీ నాయకుల ధ్వజం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా చిరునామా లాంటి వారని ఆయన సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని,అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు.మంగళవారం బెంగళూరు బస్టాండులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలు స్వామి,నవీన్ చౌదరి,మోడెం సిద్ధప్ప,జంగాల వెంకటరమణ,రామిశెట్టి కృష్ణ (కమలామత్రి),యర్రబల్లి వెంకటరమణారెడ్డి,గిరీష్ కుమార్, బోనాసి జాన్ బాబు,చల్లా నరసింహులు,కంచర్ల మల్లికార్జున నాయుడు, తమ్మిశెట్టి రామకృష్ణ,కొరముట్ల నాగరాజు,గౌస్ అజామ్, శ్రీరాములు,రమేష్ రెడ్డి,విద్యా సాగర్,రాజ్ కుమార్, మంజునాథ్, రాధమ్మపులి మహాలక్ష్మి,జాఫరన్నీ షా,విజయమ్మ,నాగమణి,రెడ్డి బూ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన 18 నెలల కాలంలోనే నియోజకవర్గాన్ని గణనీయమైన అభివృద్ధి చేశారన్నారు.ముఖ్యంగా సిసి రోడ్లు,మురుగునీటి కాలువలు,తాగునీటి బోర్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారన్నారు.ఇందుకోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు.అధిక మొత్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులను తెప్పించి ప్రజలకు అండగా



నిలిచారన్నారు.ఇంత అభివృద్ధి జరుగుతున్నా వైసిపి నాయకులు కూటమి పాలనలో అభివృద్ధి జరగలేదనడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు.ఆదర్శవంతమైన పాలనతో ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషాను చూసి జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు.ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైసిపి ఎటువంటి అభివృద్ధి చేయకపోగా ప్రస్తుతం అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.ఆ పార్టీ నాయకులకు కబ్జాలు,అవినీతి,దౌర్జన్యాలపై ఉండే శ్రద్ధ అభివృద్ధిపై లేదని చురకలంటించారు.వైసిపి చేతగాని విధానాల వల్ల ప్రజలు విసిగిపోయి ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు.సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావడం,కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనలో నియోజకవర్గం ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారని స్పష్టం చేశారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు అనవసరపు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని,లేనియెడల తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ వో సి బాధితులకు కొండంత అండ

రాజంపేట, మేజర్ న్యూస్బీ సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి బాధితులకు కొండంత అండగా నిలుస్తుంది ని రాజంపేట పట్టణ టీడీపీ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు తెలియజేశారు. మంగళవారం తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ వో సి చెక్కును టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు బాధితులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు అన్నారు. రాజంపేట పట్టణం సాతుపల్లెకి చెందిన జడ జయమ్మ కి అత్యవసర వైద్యం కోసం నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం వైద్య ఖర్చుల నిమిత్తం 3 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి %ళి%ఎల్ఓసి%ఠి% చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం జయమ్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 24 గంటలు గడవకముందే ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్థిక సహాయం చేయించినందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఆపదలో ఉన్నామని చెప్పిన వెంటనే వేగంగా స్పందించిన తీరు, అలాగే ఇన్చార్జి వినతిని వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ కొల్లి రెడ్డయ్య నాయుడు,జడ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్ నందు హిందువులపై దాడులు అమానుషం

**- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ మేరకు విశ్వహిందూ పరిషత్,మదనపల్లి జిల్లా  ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ నందు హిందువులపై జరుగుతున్న అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూ వివిధ హిందూ సంఘాలు,ధార్మిక సంస్థలతో కలిసి శాంతియుత నిరశన ర్యాలీ నిర్వహించారు.విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో దీపుచంద్రదాస్ హత్య యావత్ హిందుత్వంపై జరిగిన దాడి ఇది అన్నారు.చరిత్ర ఎప్పటికైనా త్యాగాన్ని గుర్తించుకుంటుందని,కానీ నాడు 1971లో భారత సైనికుల రక్తం ధారపోసి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టిన నేలలో మైనారిటీలుగా ఉన్న అమాయక హిందువులు నేడు అతి కిరాతకంగా చంపబడుతున్నారన్నారు.ఎవరి కోసమైతే మన ప్రాణాలు ఇచ్చామో నేడు వారే మన వారి ప్రాణాలు తీస్తుంటే అక్కడ ఉన్న ప్రభుత్వాలు,పోలీస్ యంత్రాంగం చోద్యం చూస్తోందన్నారు.కావున భారతదేశంలో మెజారిటీగా ఉన్న హిందువులు మరీ ముఖ్యంగా సెక్యులర్ హిందువులు ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు.లేదంటే భారతదేశంలో సైతం అలాంటి పరిస్థితులు అతి త్వరలో చూడబోతామని హెచ్చరించారు.

# 28న శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష

**- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని తిరుపతిలోని విశ్వం సైనిక్ మరియు నవోదయ పోటీ పరీక్షల కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం శ్రీ శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ గణిత ప్రతిభా పరీక్ష విద్యార్థులలో స ృజనాత్మకతను వెలికి తీయడం,గణితంపై ఆసక్తిని పెంపొందించడం ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ పరీక్ష ప్రధాన లక్ష్యమని తెలిపారు.స్థానిక నారాయణ పాఠశాలలో ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ పరీక్షకు 5వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతులు వారీగా నగదు బహుమతులు అందజేయబడుతాయన్నారు.మొదటి బహుమతిగా రూ.15 వేలు,ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు,త ృతీయ బహుమతిగా రూ.5 వేళతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నట్లు సొసైటీ సభ్యులు తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు 9912341033, 9963737277 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.30 చెల్లించాలన్నారు.




# పదోవ తరగతి విద్యార్థులకు అవగాహన తరగతులు

**-విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికాకండి**

**-వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రశేఖర్**

**చిట్వేలి, మేజర్ న్యూస్:**పదోవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసే విధానం పట్ల పూర్తి అవగాహన ప్రత్యేక తరగతుల ద్వారా తెలియ చేస్తున్నామని విద్యార్థుల్లో తక్కువ గ్రేడ్ నుంచి ఏ గ్రేడ్ కు అవకాశాలు ఎలా తెచ్చుకోవాలి అన్న విషయంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రశేఖర్, వెల్లడించారు. చిట్వేలి ప్రభుత్వ సమీక ృత బాలుర వసతి గ ృహం నందు పదవ తరగతి విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్వేలి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు దుర్గరాజు, వార్డన్లు ఎస్ డబ్ల్యూ ఓ లు శుభవతి, బి హైమావతి, విద్యార్థులకు సలహాలు సూచనలను అందజేశారు. ఈ సందర్రేగా వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రశేఖర్, మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గ ృహాలు పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గణితం, ఆంగ్లం, సైన్స్, హిందీ, సోషల్, తెలుగు, సబ్జెక్టులపై పరీక్ష తరహాలో విద్యార్థులకు అవగాహన పూర్తిగా ఒత్తిడి లేని విధానాన్ని తెలపడం జరిగిందన్నారు. గ్రేట్ ఏ గ్రేడ్ లోకి అవకాశం పట్ల విద్యార్థులు ఏ విధంగా మలుచుకోవాలి అన్న వాటిపై అవగాహన కల్పించామన్నారు. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల ప్రకారం ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షా కేంద్రాలలో ఎలా ఉండాలి పరీక్షలు ఎలా రాయాలి సబ్జెక్టు వారిగా తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వసతి గ ృహాల్లో ఉన్న విద్యార్థులు ,విద్యార్థినిలు, వారి ఆంక్షలు నెరవేరే విధంగా తాము పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు సుబ్బరాజు, హరి ప్రసాద్, కిరణ్, తిరుపతి రెడ్డి, రాజశేఖర్ రాజు, నరసింహారాజు, నాగరత్న, జోష?, రమణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

